# * అనర్హుడు! *

* డి. శ్రీనివాసరావు *

ఆది ఆఖరురోజు. ఆరోజున వుత్తరం వచ్చి తీరాలి. దినమొక యుగంగా గడిపేడు. ఫలితంకోసం పలవరించేడు. పర్యవసానం తేలేవరకు అతని ఆరాటం ఆగడం లేదు. తపాలవాని దర్శనం కోసం తహతహలాడుతున్నాడు. వీధిలో నిరీక్షిస్తూ నిలబడ్డాడు. దూరాన్న కనిపించిన తపాలవాని ,తోలుసంచి అతని హృదయంలోని ఆందోళనను అధికంచేసింది. దడదడలాడే గుండెలతో గబగబా ఎదురువెళ్లాడు. దయగలిగిన తపాలమనిషి ఓ కవరు చేతికందించాడు. వణికే అతనిచేతులు లేఖని అందుకున్నాయి. కంగారునుసూచించే కరాలు కవరును సరిగా చించలేక పోయాయి. కవరులోని అంశాలు అతని ఆశాసౌధాల్ని అమాంతంగా కూల్చివేసాయి. అతడు అనుకున్న విద్య నభ్యసించడానికి అనర్హుడుగా పరిగణింప బడ్డాడు.

అతడు ద్వితీయ కక్ష్య పరీక్ష ప్రధమ తరగతిలో విజయం పొందాడు. గణిత, భౌతిక, రసాయన శాస్త్రాలు అతని అభిమాన శాస్త్రాలు.అత్యంతభిమానమైన రసాయినిక శాస్త్రాల్లో వున్నతవిద్య నభ్యసించడానికి విశ్వవిద్యాలయాధికారులకు దరఖాస్తు దాఖలు చేసుకున్నాడు, విద్యకు తగిన వయస్సూ, వయస్సుకు తగిన విద్యావుంది. ఆటలలో ఆరితేరిన చెయ్యి. ఓర్పు, అణకువ అతనిసొమ్ము. సత్ప్రవర్తన అతని సంపద. శ్రద్ధ, సమర్థత చెప్పుకోదగ్గ గుణాలు. కావలసిన వాటికన్న ఘనమైన అర్హతలే వున్నాయి. తప్పకుండా వున్నతవిద్య నభ్యసించడానికి ప్రవేశం లభిస్తుందనే ధీమాతో వున్నాడు.

ఆ రోజున వచ్చినవుత్తరం అతని ఆశలను నిరాశచేసింది. అభిరుచులను మంటగల్పింది. ఆశయాలను భగ్నం చేసింది.

తర్వాత తెలిసిన విషయం అతన్ని ఆశ్చర్యంలో ముంచింది. విస్మయ చకితుణ్ణి


సిద్ధమైనాయ్!

ప్రజాబంధు

ఆఫీస్ కేలండర్లు

1947 వ సంవత్సరం, తెలుగు ఆఫీసు కేలండర్లు, తిథి వారనక్షత్రాలు సెలవులు యితర వివరాలతో సహా అందంగా తయారై అమ్మకమునకు సిద్ధంగా ఉన్నాయి.

వివరాలకు వ్రాయండి:

ప్రజాబంధు ఆఫీస్

39, ఆండర్సన్ వీధి, మదరాసు 1.

చేసింది. విశ్వవిద్యాలయ నిజస్వరూపం విభ్రాంతుణ్ణి చేసింది.

ప్రథమ పర్యాయం పరీక్షలో తప్పి రెండోసారి రెండో తరగతిలో నెగ్గిన ఓ విద్యార్థి అమాంతంగా అర్హుడయ్యాడు ఆ విద్యకే. అదృష్టవంతుడు.

నిజప్రపంచానికి మధ్యనున్న తెర తొలగి పోయింది. రంగం బయటపడింది. అర్హతలు అన్నీవున్నాయి. అవకాశాలు కావలసినవి వున్నాయి. కాని కలిగినఫలితం? అభిరుచిగల విద్య నభ్యసించడానికి అర్హుడు కాక పోయాడు. అనర్హుడుగా అధికారులచే త్రోసివేయబడ్డాడు. అతని మొర అడవిలోని ఆర్తనాదమైంది. ఆలకించే అధికారులు అశ్రద్ధ వహించారు. నిర్ణయాలు నిబంధనలు అతనిమీద నిర్దయచూపాయి. కంచె చేనుమేసింది. అర్హతార్హతలు అధికారుల ఇష్టాయిష్టాలతో తారుమారవుతాయన్న నగ్న సత్యం తేట తెల్లమయింది.

అతడి అధికారుల అబ్బాయి కాక పోవడంవల్ల అదృష్టహీనుడయ్యాడు. డబ్బున్న వారిబిడ్డ కాక పోవడంవల్ల దురదృష్ట వంతుడయ్యాడు. ఆదుకునే అండలేనందున చదువుకునే భాగ్యం లేకపోయింది. శిఫారసు చేయించుకునేశక్తి లేనందున విద్యనేర్చుకునేశక్తి దూరమయింది.

అతనివలె ఎంతమంది అలా అయిపోయారో! ఇంకా ఎంతమంది అతనిని అనుసరించ నున్నారో!

అజంతా చిత్రాలు!



ఆనాడు యేనాడో వ్రాసిన అజంతా చిత్రాలలోని స్త్రీలు అందగత్తెలు. ఆ అందచందాలు ఆకళా కోమలత్వాలు యీనాటి మహిళామండలిలో అరుదు. మాతృత్వానికి అర్హత నిచ్చే పరిపూర్ణారోగ్యం ఈనాటి స్త్రీలలో లోపించింది. విడువకుండా "అరుణ" వాడితే ప్రత్యేకంగా స్త్రీలకు యేర్పడే గర్భ సంబంధమయిన రుగ్మతలు అన్నీ తప్పకుండా అంతరిస్తవి. పరిపూర్ణారోగ్యం లభ్యమౌతుంది.

అరుణ

ఋతు సంబంధ దోషాలను అద్భుతంగా నివారించి, ప్రతి స్త్రీకి మాతృత్వ గౌరవాన్ని కలిగించగల ఉత్తమ రసాయనం.

(అన్ని మందుల షాపులలోనూ దొరకును)

ఆయుర్వేదాశ్రమము లిమిటెడ్,
79, గోపతి నారాయణచెట్టి రోడ్,
త్యాగరాయనగర్, మద్రాసు.